మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# పకడ్బందీగా కంటి వెలుగు కార్యక్రమం

## ◆ జిల్లాలో కంటి వెలుగు విజయవంతంగా నడుస్తుంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ ఒక్కరు దృష్టి లోపంతో బాధపడకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లాలో విజయవంతంగా నడుస్తుంది. వైద్య బృందాలు, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషి, సమన్వయంతో కంటి వెలుగు వైద్య శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఇందుకుగాను ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరాలు నిర్వహణకు ఆదేశించిన మరుసటి రోజు నుండే జిల్లాలో పక్కా ప్రణాళిక తయారు చేయడమే కాకుండా, ప్రణాళికను తూ.చ. తప్పకుండా అమలు చేయడం, నిరంతర పర్యవేక్షణ, రోజువారి సమక్షలు, విశ్లేషణ వీడియో కాన్ఫరెన్స్‌లు, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లను సవరించుకుంటూ ఇంకా రోజు రోజుకు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో ఆయన ఆదేశాల మేరకు జిల్లాలోని సర్పంచ్ మొదలుకొని అందరు ప్రజా ప్రతినిధులు అదేవిధంగా వైద్యారోగ్యశాఖతో పాటు, అన్ని శాఖలఅధికారులు కూడా పూర్తి స్థాయిలో కంటివెలుగు నిర్వహణలో భాగస్వాములై కార్యక్ర మాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. జిల్లాలో 441 గ్రామ పంచాయతీలు, 86 మున్సిపల్ వార్డులలోని 18 సంవత్సరాల పైబడిన వారందరికి వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగు తుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో నారాయణ పేట జిల్లాను కలుపుకుని మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో 7 లక్షల 51 వేల మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. లక్ష 49 వేల మందికి కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా జిల్లాలో మొత్తం జనాభా 1067836 ఉండగా, 18 సంవత్సరాలు పైబడిన వారు 6,94,093 మంది ఉన్నారు. ఇప్పటి వరకు 44 వేల 264 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. 17 మంది ట్రాన్స్‌జెండర్‌లకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. 7647 మందికి రీడింగ్ అద్దాలను పంపిణీ చేయ డం జరిగింది. 5267 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలను ఇచ్చేందుకు గుర్తించనైనది. 31322 మందిని ఎలాంటి కంటి దోషాలు లేనివారిని గుర్తించడం జరిగింది.



రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్... దృష్టిలోపంతో బాధపడుతూ డబ్బులు ఖర్చు పెట్టి చూయించుకోలేని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలు ఏ ఒక్కరు కూడా దృష్టి లోపంతో బాధపడకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ తానే పెద్దన్నయి, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఇదొక అద్భుత కార్యక్రమం. మన అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం దేశం లోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శమైంది. రాష్ట్ర ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వారికున్న దృష్టిలోపాలను సవరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను, రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా కంటి వైద్యపరీక్షలు చేయడమే కాకుండా కళ్లద్దాలను కూడా ఉచితంగా పంపిణీ చేస్తు న్నది. కంటి వెలుగు వైద్య శిబిరాలలో ప్రజ లకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాము. వైద్య పరీక్షలకు వచ్చే వారికి ఎక్కువ సమయం తీసుకోకుండా వైద్యులు దగ్గరుండి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అవసరమైన విధంగా సేవలు అందిస్తున్నారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జనవరి 9న జిల్లాస్థాయి కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. నిర్దేశించిన ప్రణాళిక ప్రకా రం జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నాము. ఇందుకు వైద్యా ధికారులు, మండలాల స్పెషలాఫీసర్లు, అదే విధంగా వైద్యారోగ్యశాఖ అధికారులు, కంటి వెలుగు వైద్య బృందాలు చాలా బాగా పని చేస్తున్నారు. ఇదే స్ఫూర్తిని చివరి వరకు కూడా కొనసాగించి వంద రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలో విజయవంతంగా చేస్తాము. ముఖ్యంగా ముందుగా తయారు చేసుకున్న పకడ్బందీ ప్రణాళిక ప్రకారం పంచాయతీ కార్యదర్శి మొదలుకొని అందరు ఇళ్లిళ్లు తిరిగి ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలను చైతన్యం చేస్తు న్నారు. దృష్టి లోపంతో బాధపడుతున్న వారిని కంటి వెలుగు వైద్య శిబిరాలకు తీసుకువచ్చి వారికి ఉచితకంటి వైద్య పరీక్షతో పాటు, కంటి అద్దాలు కూడా పొందే విధంగా చర్యలు తీసుకుం టున్నారు. కంటి వెలుగు వైద్య శిబిరంపై ఇటు ప్రజా ప్రతినిధులు, అటు అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందువల్లే జిల్లాలో కంటి వెలుగు వైద్య శిబిరాలు విజయవంతం అవుతున్నాయి. కంటి వెలుగు నిర్వహణపై ప్రతి రోజు నివేదికలను తెప్పించుకోవడంతో పాటు ఎక్కడైన లోపాలుంటే అప్పటికప్పుడే సరిచేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అంతేకాక ప్రతిరోజు అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం, విశ్లేషణ చేయడం చేస్తున్నాము. ప్రజల నుండి కూడా కంటి వెలుగు వైద్య శిబిరాలకు మంచి స్పందన ఉంది.



రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్



జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

# గార్లపాడు గ్రామ కొత్త బ్రిడ్జిని త్వరలో పూర్తి చేయిస్తా

## ● అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం



**ఇటిక్యాల, జనవరి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా నుండి మారమునగాల గ్రామానికి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న ఆర్అండ్‌బి బ్రిడ్జి నిర్మాణాన్ని కాంట్రాక్టర్, అధికారులతో మాటాడి త్వరగా పూర్తి చేయించేందుకు చూస్తానని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆదివారం మండల పరిధిలోని రాజశ్రీ గార్లపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 5 లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్డు నిర్మాణాన్ని, అలాగే మరో 5 లక్షల రూపాయలతో మైనార్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 8 ఏళ్లలో ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు అంతేకాక గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గార్లపాడు గ్రామంలో అభివృద్ధి కోసం ప్రాధాన్యత కల్పించానని, దళితబంధు పథకం కింద గ్రామంలోని నిరు పేదలను గుర్తించాలని స్థానిక అధికార పార్టీ నాయకులకు సూచించారు. అలాగే సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఇల్లు కట్టుకునేందుకు రూ. 3 లక్షలు ఆర్థిక సహాయం చేస్తుందని విడతల వారిగా ఇంటి బిల్లు మంజూరు అవుతుందని గ్రామస్తులకు ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించాలని, అలాగే పునరావాస కొత్త గార్లపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఉపాధ్యాయున్ని నియమించాలని ఎమ్మెల్యేను కోరారు. సంబంధిత విద్యాశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పునరావాస కొత్త గార్లపాడు గ్రామానికి ఉపాధ్యాయున్ని నియమించేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్‌బి బ్రిడ్జి నిర్మాణాన్ని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేసేలా చూస్తామని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పద్మమ్మ, ఎంపిటిసి మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు డా. అజయ్, జడ్పీటిసి రాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాముడు, సుంకన్న, మల్లన్న, మధునాయయుడు, ఈదన్న, బారాసా పార్టీ నాయకులు యుగంధర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, హుసేన్, సూరి, వేణుగోపాల్‌నాయుడు, ఈదన్ననాయుడు, మహ్మద్ హుసేన్, లాలూ, భాష తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



**మల్దకల్, జనవరి 29 ప్రభాతవార్త:** నియోజవర్గంలోని మల్దకల్ మండల పరిధిలోని బూడిదపాడు, అమరవాయి, నాగర్‌దొడ్డి, కుర్తిరావులచెరువు గ్రామంలో కోటి 30 లక్షల వ్యయం తో బిసి, ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం, నోట్‌పుస్తకాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కమ్యూనిటి హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కొరకు అనేకమైన పథకాలు ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అన్ని కులాలను గౌరవిస్తూ వారికి పూర్వవైభవం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కెసిఆర్‌తో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకుని ప్రతి గ్రామంలో పేద ప్రజలు వివాహ, శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటి ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. ప్రతిఇంటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రైతుబంధు, 24 గంటల కరెంటు, రైతుభీమా, గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇంటింటికి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. 40 ఏళ్లు అధికారం అప్పగిస్తే ఆపద సమయంలో పారిపోయారన్నారు. పక్క రాష్ట్రంలో తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు కర్ణాటకలో ఎందుకు లేవో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, కో ఆప్షన్ మెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాంరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, చక్రదర్‌రెడ్డి, తూమ్ కృష్ణారెడ్డి, శేషంపల్లి నర్సింహులు, అజయ్, నరసింహారెడ్డి, భాస్కర్, ఎల్లప్ప, నారాయణ, ఆంజనేయులు, నరెంరద్, మధునాయకి, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహ్మద్ అలీ, ఆంజనేయులు, భాస్కర్‌గౌడ్, తిమ్మరాజు, పరశురాముడు, యువ నాయకులు ప్రవీణ్, మహేష్, కిరణ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జంతర మంతర్ వద్ద భూనిర్వాసిత రైతుల సమ్మె

**గద్వాల టౌన్, జనవరి 29 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగమైన చిన్నోనిపల్లి రిజర్వాయర్ ప్యాకేజీ నంబర్ 101 కింద రద్దు కొరకై గత సంవత్సర కాలంగా సమ్మె చేస్తున్న రైతులు కృష్ణా రివర్ బోర్డుకు గతంలో ప్రధానమంత్రికి మా లేఖ పంపించామని దీని విషయమై మరలా ప్రదానమంత్రికి తెలియజేయడానికి చిన్నోనిపల్లి రిజర్వాయర్ ఐదు గ్రామాల భూనిర్వాసిత రైతులు జనవరి 29వ తేదీన ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీలో భారతదేశ ప్రధానమంత్రికి కేంద్ర జలశక్తి కేంద్రశాఖ మంత్రికి, కృష్ణా రివర్‌బోర్డు కలిసి ఈ చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దుచేసి రైతులపట్టా భూములు 2464 ఎకరాలు రైతులకు ఇవ్వాలని తెలంగాణ ప్రజలమైన మాకు బచావత్ కమిటి నుండి కేటాయించబడిన 15.9 టిఎంసిల నీళ్లను ఆర్డీఎస్ పొలానికి పారించి అక్కడి రైతులకు న్యాయం చేస్తూ తెలంగాణకు వ్యతిరేకమైన ఈ చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేసి రైతులకు అప్పగించాలని విజ్ఞప్తి చేయనున్నారు. ఈ విషయంలో ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించి మా ఐదు గ్రామాల రైతులను ఆదుకుని మాకు ప్రధానమంత్రికి రైతులు, ప్రజలు మనవి చేసుకుంటున్నారు.




# ఇసుక..బకాసుర



- అక్రమ ఇసుక తరలింపు పై అధికారుల అలసత్వం
- ఇసుక డంపుల నిల్వలపై దాటవేత సమాధానాలు
- ప్రకృతి సంపద పక్కదారి పట్టించుకోని వైనం
- అధికార యంత్రాంగం మొద్దు నిద్ర



ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్న హిటాచి వాహనం



ఇసుక డంపు నిల్వలు

**ఖిల్లాఘణపురం, జనవరి29 ప్రభాతవార్త:** మూడు పువ్వులు, ఆరుకాయలు అనే చందంగా ప్రకృతి సహజసిద్ధంగా వర్షాల వల్ల వస్తున్న ఇసుక మేటలు పర్వతాలు, గుట్టలు ఇష్టరీతిగా త్రవ్వకాలు జరు పుతూ భారీ వాహనాల్లో ఇసుక మట్టి తరలిస్తూ ఇసుక బకాసురులకు కాసుల వర్షం కురిపిస్తున్న అధికార యంత్రాంగం దాటవేత సమాధా నాలతో కాలయాపన చేస్తూ ప్రకృతిసంపదను కొల్లగొట్టే వారితో భారీ వాహనాలతో రాత్రి పగలు తేడాలేకుండా ఇసుకను మట్టిని ఎల్లలు దాటిస్తుందని మండలంలో విమర్శలు వెల్లువెత్తు న్నాయి. ఇండ్ల నిర్మాణ యజమానులకు తట్టెడు ఇసుకను అవసం ఉన్న అధికారులకు నిబంధనలు గుర్తుకొస్తాయి కానీ ఇసుక బకాసు రుని అడుగతే నిబంధనలు తుంగలో తొక్కి వెనువెంటనే అనుమతులు ఇసుక తరలించే ట్రాక్టర్ల చెంతకు చేరుతున్నాయి. మండల పరిధిలోని వాగుల పరిసర ప్రాంతాల్లో ఇసుక డంపులు ఏర్పాటు చేస్తున్న కంటికి కనబడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రతి పక్ష బీజేపీ పార్టీ నాయకులు సాక్షాదారాలతో పట్టిస్తే అధికారుల వ్యవహారశైలితో పలు అనుమానాలకు దారితీస్తుంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో కోట్లాది రూపాయల విలువచేసే ఇసుకను తరలిస్తున్నారని వాగుల పరిసర ప్రాంతాల ప్రజలు పలు మార్లు ఇసుక రవాణాను అడ్డుకున్నారు. మండల పరిధిలోని కమలుద్దీన్‌పూర్ గ్రామపంచాయితీ పరిధిలోని కొత్తపల్లి వాగులో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఇసుక డబుల్ బెడ్ రూమ్ ఇసుక పేరుతో ఇసుకను తరలిస్తూ ప్రజల అవసరాల గురించి పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారని పరిసర గ్రామాల ప్రజలు పలుమార్లు ఇసుక తరలిం పును అడ్డుకున్నా సంఘటనలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను పూర్తి చేయల్సిన నాయకులు ఇసుక అక్రమ రవాణా దందాకు ఇష్టరీ తిగా వాగులు, కాల్వలకు వర్షానికి కొట్టుకొచ్చిన ఇసుకపై కన్ను లు పడడంతో నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్లు, టిప్పర్లతో తోడుకున్న వారికి తోడుకున్నంత అనే విధంగా హిటాచీలు భారీ వాహనాల సాయంతో దోచేస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు ఇసుక తరలించడానికి ట్రాక్టర్లు మాత్రమే వినియోగించాలని నిబంధన ఉన్న కనీస మా అధికారులకు అవగాహన లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. వాగుల నుండి ఇసుకను పైకి తరలించి ఇసుక డంపులు నిల్వలు చేస్తూప్రకృతి సంపదను పక్కదారిపట్టిస్తున్నారని ప్రతిపక్ష నాయకులు మొరపెట్టుకుంటున్న పెడచెవిన పెట్టిన అధికార యంత్రాంగం అప్పటికప్పుడు కథనాలు రాస్తూ ఫిర్యాదుదారులకు కల్లొబొల్లి కబుర్తు చెబుతున్నారు. రెండు పడకల ఇండ్ల ప్రభుత్వ పథకం పేరుతో ఇప్పటికే ఇసుకను ఎక్కువ మోతాదులో సేకరించాలని బీజేపీ నాయ కులు ఆరోపిస్తున్నారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టే యజమానులకు ఆన్‌లైన్ ఇసుక దొరకడంలేదని కానీ రాత్రి వేళల్లో ఇష్టారీతిగా బ్లాక్ దందాలో ఇసుక దొరుకుతుందని ఇండకల నిర్మాణాల యజమానులు వాపోతున్నారు. రాబోయే రోజుల్లో మండల పరిధిలో ఇల్లు కట్టుకోవ డానికి సుక దొరకడం కష్టంగా మారుతుందని మండల వాసులు వాపోతున్నారు. వాగుల్లో నీరు పారుతున్న ఇసుక త్రవ్వకాలు జరు పుతూ ప్రధాన రహదారులపై వాహనాలు వెళ్లడం శోచనీయమని ప్రకృతి ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అవసరాలకు మించి ఇసుకను పక్కదారి మళ్లిస్తున్నారని విమర్శలు వస్తున్న అక్ర మ ఇసుక తరలింపును అడ్డుకునే వారు లేకుండా పోయారు. అధి కార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ పథకాల పేరుతో ఇసుక అక్రమ రవాణా మండలంలో పెద్దఎత్తున రాత్రిపగలు అనే తేడా లేకుండా జరుగుతుంది. ఇసుక రవాణాపై ఆంక్షలు ఉంటే వెంటనే మట్టి తరలింపుకు తెర తీస్తూ గుట్టలు మింగేసి భూముల అక్రమనకు మార్గం సుగమం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారు లతో చేతులు కలిపి వెంచర్లకు మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపదను పక్కదారి పట్టిస్తూ దోచే కాడికి దోచేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరు చెబుతూ అక్రమ దందాలకు అధికారులు వంత పాడుతున్నారు. ప్రభుత్వ ఆస్థులపై ప్రకృతి సంపదపై అధికారులు పర్యవేక్షణ లోపంతోనే సమస్యలు తలెత్తు న్నాయి. ప్రభుత్వ ఆస్థులు కనుమరుగవుతున్న ప్రభుత్వ అధికారులు మొద్దునిద్ర నటిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు రాకపోతే రాబోయే కాలంలో ప్రతి ఒక్కరు మూల్యం చెల్లించుకోక తప్పదు.

అక్రమ రవాణాపై చెరవాణిలో తహసిల్దార్ భానుప్రకాష్‌ను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.



ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్



అక్రమ రవాణాపై తహసిల్దార్ భానుప్రకాష్‌ను నిలదీస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి

### అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవడం అధికారుల బాధ్యత: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబు గౌడ్



మండల పరిధిలోని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం ప్రకృతి సంప దను కాపాడడం అధికారుల బాద్యత లేనని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్ తెలిపారు. ఇసుక డంపును నిల్వలను బీజేపీ నాయకులు గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అవివేకమని అన్నారు. సీజ్ చేసిన ఇసుక డంపులకు టెండర్లు వేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూ ర్చాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు విపియోగించిన వాహనాలపై కేసు నమోదు చేయాలని గుర్తు చేశారు. ప్రకృతి సంపదను ఇష్టారీతిగా తరలిస్తే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతామని అన్నారు. అధికార పార్టీ నాయకుల ఆగడాలకు అధికారులు అడుగులకు మడుగు లోత్తడం బాధాకరమని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక సీఐటీయూరైతు సంఘం వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున కార్మిక వర్గం కదం తొక్కాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. జిల్లా సదస్సు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రూ.10లక్షల మందితో కేంద్ర ప్రభుత్వంపై సమరశఖం పూరిస్తామన్నారు. మూడు వ్యవసాయ కార్మిక చట్టాలను తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం రైతుల యొక్క మరణాలకు కారణమైందని గుర్తు చేశారు. నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు విద్యుత్ సవరణ బిల్లు ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులు 200 పని దినాలు, కనీస వేతనం రూ.600లు నిర్ణయించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.శ్రీనివాసులు, శ్రీనివాసులు, ఆంజనేయులు, శ్రీనివాసులు, రామయ్య, ఈశ్వర్, మల్లేష్, అశోక్, దశరథం, మాసమ్మ, పార్వతమ్మ, వెంకటేశ్వర్లు, మల్లేష్, మహేష్, కళాశతి తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న టి.సాగర్

## ఉద్యమ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి



ఉద్యమ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణ

**వీపనగండ్ల,జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి వచ్చిన జూపల్లి కృష్ణారావు ఉద్యమ క్యాలెండర్ ను తన అనుచరులతో ఆవిష్కరణ చేశారు. గ్రామాలలో ప్రతి ఇంటింటికి క్యాలెండర్ చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహా రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, మండల నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, పుట్ట గంగిరెడ్డి, రవీందర్ రెడ్డి, గోపి, క్యాతం, కురుమయ్య, పల్లె నరేందర్, కావలి మహేష్, బాలపీరు, పెబ్బేటి మహేష్, జేసీపీ కృష్ణ మందాపురం, రాజు గుమ్మడం, సత్తి సర్వారెడ్డి, సాయికృష్ణ, నాల్గవ వార్డుమెంబర్ వెంకటేశ్వర్లు చిన్న ఉష అన్న దప్పు నాగరాజు, వడ్ల శ్రీనివాసులు, సాయిబాబు, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు తాగి 80 గొర్రెలు మృతి



కలుషిత నీరు తాగి మృతి చెందిన గొర్రెలు

**మూసాపేట,జనవరి 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మహ్మదుసుంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు మేతకోసం సంగారెడ్డి జిల్లా సదాశివపేట వద్దకు వెళ్లారు. అక్కడ గతనెల రోజుల నుండి గొర్రెలను మేపుతున్నారు. అందులో భాగంగా ఆదివారం అక్కడ గాయత్రి కంపెనీ వదిలిన కలుషిత నీరు తాగి దాదాపు 80 గొర్రెలు మృతి చెందినట్లు గ్రామసర్పంచ్ నిర్మల కాశినాథ్ తెలిపారు. గొల్ల హనుమన్న, ఎర్ర మల్లయ్య, గొల్ల రాములు, మల్లయ్యలకు చెందిన గొర్రెలుగా గుర్తించారు. ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అగ్నివీరుకు ఎంపికైన సూరపూర్ యువకుడు



**లింగాల,జనవరి 29 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని సూరాపూర్ గ్రామానికి చెందిన జిల్లెల కార్తీక్‌కుమార్ అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు. శనివారం రాత్రి ఆర్మీ ప్రకటించిన ఫలితాల్లో అర్హత సాధించినట్లు తెలిపాడు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ దేశభద్రతే తన లక్ష్యమని, చిన్నప్పటి నుండి ఆర్మీలో చేరి దేశ రక్షణ చేయడమే నా చిన్ననాటి కల అని తెలిపాడు. 2021లో సూర్యాపేట జిల్లాలో జరిగిన ర్యాలీలో తాను దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికైనట్లు తెలిపారు. తమ గ్రామం నుండి ఎన్నికైన మొదటి వ్యక్తి కావడంతో యువతలో చాలా ఆనందం నెలకొంది. ఆర్మీకి ఎన్నికైన సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఆర్థికసాయం అందజేసిన ఎం.రఘువర్ధన్‌రెడ్డి



**వనపర్తి రూరల్,జనవరి 29 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామానికి చెందిన మేస్త్రీ దారమోని నాగరాజు, వనపర్తి జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పని చేస్తు ప్రమాదవశాత్తు జరిపడ్డాడు. చికిత్స పొందుతున్న మేస్త్రీ దారమోని నాగరాజును రాజనగరం సింగిల్‌విండో వైస్ చైర్మెన్ ఎం.రఘువర్ధన్ రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. చికిత్స ఖర్చులకు వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎల్ఓసీ అందజేస్తారని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమందడి మండల బీజేపీ గిరిజన మోర్చ అధ్యక్షుడిగా అంగోతు కిషన్ నాయక్



**పెద్దమందడి,జనవరి 29 ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం బీజేపీ మోర్చా అధ్యక్షుడిగా అంగోత్ కిషన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ తిరుపతి నాయక్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సీకిరిచెట్టు తాండాలో బీజేపీ గిరిజన మోర్చ అధ్యక్షుడు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. మండల బీజేపీ గిరిజన మోర్చ అధ్యక్షుడిగా అంగోత్ కిషన్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటి తెలియాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ నాయక్, రవి నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల పర్యటన

**దేవరకద్ర,జనవరి 29 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 10లకు మండంలోని చౌదర్ పల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజతో పాటు సిసి రోడ్ల పనులు ప్రారంభిస్తారు. అలాగే 11.30లకు బల్సుపల్లిలో కూడ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజతో పాటు సిసి రోడ్ల పనులు ప్రారంభించి కళ్యాణ లక్ష్మీ.షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేస్తారు. 12.30 లకు అడవి అజిలాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజతో పాటు సిసి రోడ్ల పనులు ప్రారంభించి,చెక్‌డ్యాం పనులకు భూమిపూజ చేస్తారు. సాయంత్రం 3కు దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆల పర్యవేక్షిస్తారని పార్టీ నాయకులు తెలిపారు. కావున ఉమ్మడి మండలానికి సంబంధించిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు,కార్యకర్తలు,అనుబంద సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతుసంఘాల నాయకులు,యూత్‌నాయకులు,మూడా పాలకవర్గసభ్యులు అధికసంఖ్యలో హాజరుకవాలని వారు కోరారు.

# సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కేరళలోని త్రిశూర్‌లో సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మారేపల్లి మండలం నాగ మల్లేష్ 10వ తరగతి విద్యార్థి రూపొందించిన రోబో సహాయంతో బోరు బావి నుంచి పిల్లలను రక్షించడం, శారద హైస్కూల్ నాగర్‌కర్నూల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వినోద్ రూపొందించిన కాలు వలో ఉన్న నీటి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం అనే ప్రయోగాలను ప్రదర్శించారు.

**రోబో సహాయంతో బోరు వెల్ నుంచి పిల్లలను రక్షించడం:** బోరు బావి పూడ్చకుండా ఉండటం కారణంగా బోర్వెల్ ప్రమాదాలు చోటు చేసుకోవడం, చిక్కుకున్న బోరు బావి నుంచి పిల్లలను రక్షించడం ఒక పోర్టబుల్ రోబోట్ సహాయంతో పిల్లలను రక్షించవచ్చునని నాగ మల్లేష్ పేర్కొంటున్నారు. ఖర్చు తక్కువ, చర్య వేగంగా జరుగుతుంది. రోబోట్ ఆక్సిజన్ సరఫరా చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సీసీ టీవీ కెమెరాను ఉపయోగించి నిరంతరం పరిశీలించవచ్చు.

వర్టెక్స్ టర్బైన్..ఇది కెనాల్ వాటర్ నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఎలా అంటే ప్రవహిస్తున్న కెనాల్ నీటి నుంచి టర్బైన్ ద్వారా విద్యుత్‌ను తయారు చేయవచ్చు. అలాగే అందులోని వాటర్ వృథా కాకుండా పంట పొలాలకు సాగునీరుగా ఉపయోగిస్తూ ఉంటాము. భవిష్యత్తు కాలంలో మనం ఉపయోగించే కరెంటు ఎంతో ముఖ్యం. కనుక ఈ పద్ధతి ద్వారా మనం టర్బైన్ నుంచి విద్యుత్ తయారు చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గిపోయి ఆదాయం కూడా పెరుగుతోంది. కాబట్టి అందరు



కెనాలో విద్యుత్ ఉత్పత్తి ప్రదర్శన

కెనాల్ సమీపంలోని వారు ఇలాంటి పద్దతులను ఉపయోగించి తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

## శ్రీశ్రీ గుండ్ల భీమరాయస్వామి జాతర సందర్భంగా బండలాగుడు పోటీలు

**అలంపూర్,జనవరి 29 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండల పరిధిలోని తొత్తినోనిదొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ గుండ్ల భీమరాయస్వామిని ఆర్. కిశోర్ దర్శించుకున్నారు. అనంతరం బండలాగుడు పోటీలు శ్రీశ్రీశ్రీ గుండ్లభీమ రాయస్వామి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకుడు ఆర్. కిశోర్ ముఖ్య అతిథిగా హాజరైన ఆయనను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ గుండ్ల భీమరాయస్వామి జాతరను పురస్కరించుకుని బండలాగుడు పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు. అదే విధంగా గ్రామ అభివృద్ధి కొరకు ప్రతిఒక్కరు ఐక్యతతో గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు శ్రీ గుండ్ల భీమాస్వామి వారి ఆశీస్సులతో గ్రామంలోని రైతులు, ప్రజలు అన్ని వర్గాల ప్రజలు దినదినాభివృద్ధి చెందాలని,ఆయురారోగ్యాలతో సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. జాతరను పురస్కరించుకుని బండలాగుడు పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు ఐక్యతతో గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు గుండ్ల భీమాస్వామి వారి ఆశీస్సులతో గ్రామంలోని





బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

రైతులు,ప్రజలు అన్ని వర్గాల ప్రజలు దినదినాభివృద్ధి చెందాలని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ శివ, కొత్తపల్లి సర్పంచ్ గోపాలకృష్ణ, ఎంపిటిసి ఉమేష్‌గౌడ్, వెంకటేష్, నడిగడ్డ యూత్ వీరేష్, డీలర్ నాగన్న, ఏలియాజర్, ప్రభాకర్, దగ్గుపాటి తిరుమల్, మునీశ్వర్, భాస్కర్, కార్తీక్, సంపత్, సురేష్, మెసెక్, జీవన్, వీరేష్, మల్లేష్, లక్ష్మన్న, పురుషోత్తం, పాండు, విజయ్, కిశోర్, అన్న యువసైన్యం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డు ఉన్న మేస్త్రీకి మోటార్ సైకిల్ ఇవ్వాలి

**పెద్దమందడి,జనవరి 29 ప్రభాతవార్త:** వనపర్తి భవన నిర్మాణ కార్మిక రంగంలో గుర్తింపు కార్డు కలిగిన ప్రతి మేస్త్రీకి మోటార్ సైకిల్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలినిక్సన్ కోరారు. ఆదివారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు జి.మదన్ సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ను ఇస్తానని ప్రకటించడం జరిగిందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఇంటికి కార్మికులందరు రాయబారిగా వెళ్లి మోటార్ సైకిల్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి నాలుగు కోట్లు వెల్ఫేర్ ద్వారా నిధులను వాడుకోవడం జరిగిందని వెంటనే వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. 55సంవత్సరాలు నిండిన కార్మికునికి వెల్ఫేర్ బోర్డు ద్వారా రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.వెంకటయ్య, ఓంకారం, సహాయ కార్యదర్శి నరేందర్, గోవిందు, నాయకులు నందిమల్ల రాములు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలుగురికి రక్తదానం

**వనపర్తి ప్రతినిధి,జనవరి 29 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఆదివారం ఉదయం ఒక్క గంట సమయంలో నలుగురికి రక్తదానం చేసినట్లు యువశక్తి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వనపర్తి లోని రామాలయం కాలనికి చెందిన నరసింహ కు ఆపరేషన్‌కొరకు, కేడీఆర్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మ అనే మహిళకు, చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన అలివేల అనే మహిళకు మోకాలు ఆపరేషన్ కొరకు, జమ్మపురం గ్రామానికి చెందిన క్రిష్ణమ్మ అనే మహిళకు రక్తం తక్కువగా ఉందని, ఇలా ఒక్క గంట సమయంలో నలుగురికి ఆపద సమయంలో రక్తదానం చేసిన ఘనత యువశక్తి ఫౌండేషన్ సభ్యులది. అత్యవసర సమయంలో రక్తం అవసరం అని డాక్టర్లు చెప్పగా గుర్తుకు వచ్చే ఒకే ఒక్క ఫౌండేషన్ యువశక్తి ఫౌండేషన్ అని ఫౌండేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్ తెలిపారు. రక్తదానం చేసిన యువకులు రాజనగరం గ్రామానికి చెందిన బాలరాజు, బాలానగర్ కాలనికి చెందిన నాగరాజు, విజయ్, వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సెక్యూరిటీ బండారు అనిల్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, లక్ష్మణ్, బాలరాజు, జనరలఖ సెక్రటరీ మోహన్ నాయుడు, నాగరాజు, విజయ్ పాల్గొన్నారు



రక్తదానం చేస్తున్న దృశ్యం

## గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 29 ప్రభాతవార్త:** 33 సంవత్సరాలకు పూర్వం వారందరు మహబూబ్‌నగర్ ప్రభుత్వ బీఈడీ కళాశాలలో బీఈడీ విద్యనభ్యసించారు. ప్రస్తుతం వివిధ జిల్లాలోనే కాక వివిధ రాష్ట్రాలలో గొప్పగొప్ప స్థానాలలో పనిచేస్తూ ఆదివారం మహబూబ్‌నగర్ సమీపంలోని కెసిఆర్ ఎకో అర్బన్ పార్కులో కలుసుకున్నారు. 33 సంవత్సరాల తర్వాత అందరు ఒకచోట చేరిన సందర్భంగా వారి కలయిక ఉద్విగ్న భరితంగా మారింది. 1990 ప్రభుత్వ బీఈడీ కళాశాల బ్యాచ్ పూర్వవిద్యార్థులందరూ ఆదివారం కళాశాల బ్యాచ్ పూర్వ విద్యార్థులందరూ ఆదివారం మహబూబ్‌నగర్ కెసిఆర్ ఎకో అర్బన్ పార్కులో కలుసుకున్నారు. కార్యక్రమానికి అప్పటి బీఈడీ కళాశాల లెక్చరర్లు నరసింహ (విశ్రాంత డిఐజి)జగదీష్‌లు హాజరై తాము చదువు చెప్పిన విద్యార్థులందరూ గొప్ప గొప్ప స్థానాల్లో ఉంచడం తమకే ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈసందర్భంగాపూర్వవిద్యార్థులందరూ కలిసిగురువులను సన్మానించారు.కాగా వివిధ రాష్ట్రాలలో, వివిధ జిల్లాలలో ఉన్నపూర్వ విద్యార్థులు అందరిని ఒకే దగ్గరికి చేర్చి వారి యోగక్షేమాలు తెలుసుకునేలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించిన సమాచార శాఖ ఎడి వెంకటేశ్వర్లు, జడ్చర్ల ఎంఈఓ మంజుల, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, ఎల్ఐసి ఉద్యోగి రాజేష్, రిటైర్డ్ టీచర్ రాజేంద్రప్రసాద్, టీచర్లు కోట్ల శ్రీనివాస్, రాములులను మిత్రులందరు అభినందించారు.

## రహదారిని అక్రమంగా ఆక్రమిస్తున్నారని అడ్డుకున్న గ్రామస్తులు

**వెల్దండ,జనవరి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమినోనిపల్లి గ్రామానికి వచ్చే రహదారిని ఇటీవల కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన చేపట్టి అక్రమాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి, గ్రామస్తులు రాజు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే రహదారిని ఆక్రమించాలని చూస్తూ ఊరుకోమని రోడ్డును ఆక్రమించి రాతి కడ్డీలతో ఫినిషింగ్ చేయాలని ప్రయత్నించారని వారి ప్రయత్నాన్ని గ్రామస్తులతో కలిసి అడ్డుకున్నామని తెలిపారు. ఇంకోసారి రహదారిని ఆక్రమించాలని ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.



నక్షబాటను పరిశీలిస్తున్న గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి

## ఉచిత పశు వైద్య శిబిరం



**వీపనగండ్ల,జనవరి 29 ప్రభాతవార్త:** పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని పుల్గర్‌చెర్ల గ్రామంలో ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సురేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్.స్రవంతి ఒక కోడెలో సర్జరీ చేసి కాళ్లకి ఉన్న రిల్లాని తీయడం జరిగింది. మొత్తం 37పశువులకు ఉచత ఆరోగ్య చికిత్సలు, గర్భనిర్ధారణ పరీక్షలు, 15 దూడలకు నట్టల నివారణ మందులు త్రాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లు డా.శివ నాగ పావని, డా.రవి కుమార్, డా.తిరుపతి, డా.సాగర్, ట్రేని డాక్టర్స్, వనపర్తి జిల్లా పశు వైద్యులు డా.శ్యామ్, సిబ్బంది శివాజీ, మధు, ఖుర్షీద్ పాల్గొన్నారు.

## టీఆర్‌టీఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షురాలిగా వి.సుజాత నియామకం

● రాష్ట్ర అధ్యక్షుడు కావలి అశోక్ కుమార్



**వనపర్తి ప్రతినిధి,జనవరి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షురాలిగా వి.సుజాత ను నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కావలి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం టీఆర్‌టీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల విషయం పై కార్యవర్గ సమావేశం సుదీర్ఘంగా చర్చలు జరిపారు. గతంలో వనపర్తి జిల్లా టీఆర్‌టీఎఫ్ అధ్యక్షునిగా ఉన్న ముక్తాల మురళి 317జీవో లో మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ కావడంతో వనపర్తి జిల్లా టీఆర్‌టీఎఫ్ అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడింది. యురళి స్థానంలో వి.సుజాత ను సభ్యుల ఏకాభిప్రాయం మేరకు నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కావలి అశోక్ కుమార్ తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, గద్వాల జిల్లా అధ్యక్షులు మురళి, బాలరాజు, ఖాసీం, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## దత్తాయిపల్లి గ్రామ ఎంపీటీసీ తండ్రి దశదినకర్మలకు హాజరైన మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి,జనవరి 29 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ వెంకటయ్య తండ్రి దినకర్మకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.మాణిక్య, రైతుబంధు అధ్యక్షులు దేవర నరసింహ, సర్పంచులు దేవేందర్, రాజు నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులుఉస్మాన్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు చిట్యాలరాము,బాబునాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**గండీడ్,జనవరి 29 ప్రభాతవార్త :** ఆదివారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు పలువురు కుటుంబ సభ్యులకు నేనున్నానని ధైర్యం చెప్పారు. మండల పరిధిలోని పెద్దతండాలో ఉన్న కాళికాదేవిని దర్శించుకుని అర్చకులకు నూతన పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మహ్మదాబాద్ మండల కేంద్రంలోని శివస్వాములకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు మారుతి కిరణ్. అనంతరం వెంకట్‌రెడ్డిపల్లి గ్రామంలో కార్యకర్త శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసి కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపురం తండాలో కూడా రెండు వేర్వేరు తండాల్లో ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య, మండల అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి కాశినాథ్, మండల ఉపాధ్యక్షుడు బోడి అనంత్, గిరిజన మోర్చా రమేష్, కోమటి సురేష్, శ్రీను, భీమయ్య, బిజెవైఎం పరిగి కన్వీనర్ రాజు, బేడి గోపాల్, శివకంటి నర్సింలు, మనోహర్, శివకుమార్, అనిల్, చందు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉద్యాన కళాశాలకు మంత్రి రాక

**పెద్దమందడి,జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలోని మోజర్ల శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాలకు సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రానున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ లక్ష్మీ నారాయణ తెలిపారు. కళాశాలలో బాలికల వసతి గృహానికి అదనపు గదుల నిర్మాణం కోసంమంత్రి, ఉద్యాన కళాశాల వైస్ ఛాన్సులర్ నీరజ ప్రభాకర్ లు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. బాలికల వసతిగృహం గదుల కొరత వలన విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఈ అదనపు గదుల నిర్మాణంతో తీరిపోతుందని కళాశాల డీన్ లక్ష్మీనారాయణ తెలిపారు.

# వైభవంగా శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవం



దేవరకద్రలో లక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

దేవరకద్ర,జనవరి 29ప్రభాతవార్త: దేవరకద్రలో ఆదివారం తెల్లవారుజామున శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దేవరకద్రలో లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27న ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే ఉత్సవాలలోని ప్రధానఘట్టమైన ఈ కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ పవిత్ర కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం ముందుగా కుంభం కార్యక్రమాన్ని ఆచారం ప్రకారం నిర్వహించారు. దేవస్థానం చుట్టూ ప్రత్యేక ప్రదక్షిణల అనంతరం శోభాయమానంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి రథోత్సవాన్ని ప్రారంభించారు.

**రథాన్ని లాగడానికి పోటీపడ్డ భక్తులు:** పురోహితుల వేధమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరినామశ్చరణల మధ్య ఈ రథం ఊరేగింపు ముందుకు కదిలింది. దేవస్థానం నుండి స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వరకు ఈ రథోత్సవఘట్టాన్ని నిర్వహించారు. స్వామి వారి రథోత్సవానికి పట్టణ ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. రథోత్సవం వెనుక మహిళలు దైవగీతాలు అలపిస్తూ నడిచారు. రథం వచ్చే మార్గంలో పట్టణ ప్రజలు నిండుకుండ నీళ్ళు చల్లి ఘనంగా స్వాగతం పలికారు. అడగడుగున భక్తులు స్వామి వారికి పూజలు చేసి తరించారు. రథోత్సవం అనంతనం స్వామి వారిని మళ్ళీ దేవస్థానంలోకి ఊరేగింపుగా తీసుకెళ్ళి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని కూడ అలంకరించారు. అలాగే మూలమూర్తికి విశేషపర పంచామృతాభిషేకం, అఖండవచన పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. అలాగే స్వామి వారి సన్నిధిలో మహాభిషేకం, అన్నసంతర్పణం తదితర పూజాకార్య క్రమాలను కూడ నిర్వహించారు. దీంతో దేవరకద్ర భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. ఒక్కసారిగా పవిత్రవాతావరణ నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు కృష్ణాచారి, శ్రీనివాసచారి, పురోహితులు ప్రాణేశ్‌చారి, సంజీవచారిలతో పాటు నిర్వహకులైన దేవస్థానం చైర్మెన్ బీసు శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు మున్నూరు ప్రతాపులు. నాగిరెడ్డి, నరసింహ్మారెడ్డి, మధు, పట్టణప్రజలు, భక్తులు, మహిళలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

వెల్దండ, జనవరి 29 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నట్లు ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దండ మండల కుందారం తాండ బీటీ రోడ్డు, లాలుతాండ బీటీ రోడ్డు, అల్లంతోటబావితాండ, నారాయణపూర్, సిలోనిబావితాండల్లో భూమి పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలన్నారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే



గండీడ్,జనవరి 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని రెడ్డిపల్లిగేటు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. పెట్రోల్ బంక్ యజమాని కృష్ణారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామంలో వారికి బంకు ఏర్పాటు చేయడం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వాహనదారులు పెట్రోల్ బంకులు అందుబాటులో లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులకు ఉత్తమ సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, బంకు యజమాని కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, తనయుడు రితిక్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి, ఎవి రాములు, సంజీవరెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మినారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ జంగల్ల వెంకటయ్య, కర్రె భరత్‌కుమార్, జితెందర్‌రెడ్డి, ఆశన్న, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు నల్లబోలు సురేష్‌రెడ్డికి ఘన సన్మానం



రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు నల్లబోలు సురేష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వెల్దండ, జనవరి 29 ప్రభాతవార్త: ఇటీవల రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన నల్లబోలు సురేష్‌రెడ్డిని మండల కేంద్రంలో ఆదివారం ఎల్‌హెచ్‌ఎస్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతులనాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. రిక్రియేషన్‌క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, గన్యనాయక్, జయరాంనాయక్, లాలునాయక్, వెంకట్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## ఈదమ్మ మాందాత ఉత్సవాల హుండీ లెక్కింపు



వెల్దండ, జనవరి 29 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామంలో ప్రతి యేడాది సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని ఈదమ్మ మందాత ఉత్సవాలను అంగ రంగా వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు, హుండీ ఆదాయాన్ని ఆదివారం ఆలయ నిర్వా హకులు లెక్కించారు. రూ.13,118ల ఆదా యం వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు గోపాల్ నాయక్, రాజశేఖర్, భీమరాజు, భీమయ్య గౌడ్, బచ్చలకూర శ్రీను, రామకృష్ణ, భిక్షపతి, రామచంద్రయ్య, నాగర్జునరెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఓల్టేజీ సమస్యను పరిష్కరించండి

ఖిల్లాఘణపురం,జనవరి 29 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బండరిగేరి, మంగలిగేరి ప్రాంతాల్లో గత సంవత్సరం కాలంగా లో వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ప్రభాతవార్తతో మొరపెట్టుకున్నారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు సమస్య గురించి వివరించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యతో బల్బులు, టీవీ లు వెలగడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సుమారు 50 కుటుంబాల ఇండ్లలో ఎలక్ట్రానిక్ వస్తువులు గృహ ఉపకరణ, విద్యుత్ వస్తువులు కాలిపోవడం సర్వసాధారణంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 24గంటల పాటు నాణ్యమైన కరెంటు అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదని అన్నారు. కాలనీవాసుల ఆక్రందన చెవిటోడి ముందు శంఖం ఊదినట్లుగా ఉందని అన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ బిగించి లో వోల్టేజీ సమస్యను పరిష్కారించాలని కాలనీవాసులు కోరారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ కొండయ్యను వివరణ కోరగా గతంలో కేటాయించిన ట్రాన్స్ఫార్మర్లు మంజూరు అయ్యాయని బండారుగేరి, మంగలిగేరి వాసులకు ఒక ట్రాన్స్ఫర్మర్ ను మరొకటి కస్తూర్బా పాఠశాల సమీపంలో కాలనీవాసులకు ఏర్పాటు చేస్తామని అన్నారు. లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు.

## మన్‌కీ బాత్ వీక్షించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు



ప్రధాని మోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న డికె అరుణ, ప్రజాప్రతినిధులు

గద్వాల టౌన్,జనవరి 29 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మండలంలో అనంతపురం గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరెంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మండల కమిటిసభ్యులతో, పోలింగ్ బూత్ అధ్యక్షులతో, శక్తి కేంద్ర ఇంఛార్జిలతో, ప్రజలతో కలిసి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ వీక్షించారు. మన్‌కీ బాత్ ప్రతినెల చివరి ఆదివారం ఒక గంట ప్రధానమంత్రి నరెంద్రమోడీ మాట్లాడతారు. ఏదైనా ముఖ్యమైన విషయం ప్రజలందరికి తెలియాలనుకుంటే ప్రదానమంత్రికి లేఖ ద్వారానో, ట్విట్టర్ ద్వారానో పంపితే మన్‌కీ బాత్ ద్వారా దేశ ప్రజలందరికి తెలియజేస్తారు. గతంలో ప్రధానమంత్రి జోగులాంబ అమ్మవారి గురించి మాట్లాడడం జరిగింది. సామాన్యులు కూడా ఏదైనా సమస్య ఉన్నా ప్రధానమంత్రి నరెంద్రమోడీ దృష్టికి తీసుకుపోవచ్చు. మన్‌కీ బాత్ ద్వారా దేశ ప్రతిష్టను పెంపొందించడానికి మన సంస్కృతి, సౌకర్యాలను ఏ విధంగా చేసుకోవాలని వివరిస్తారు. మన్‌కీ బాత్ ప్రారంభించి వచ్చే ఏప్రిల్‌లో 100వ మన్‌కీ బాత్ అవుతుంది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ టి. రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ ఎన్. భాగ్యశ్రీ, ఉపసర్పంచ్ రవి, బిజెపి సీనియర్ నాయకులు పూడూర్ నరెందర్‌రెడ్డి, పసుపుల రామకృష్ణ, బ్రహ్మేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పూడూరు ఈశ్వర్, రవిందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విరపురం రఘు, ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యలు ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్



వార్డులో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ ఛైర్మన్

గద్వాల టౌన్,జనవరి 29 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 27,28 వార్డుల్లో వార్డు వాక్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్‌తో పాటు కౌన్సిలర్ బి.మురళి వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వడ్డెర సంఘం కుల పెద్దలతో కలిసి శ్రీ రామాంజనేయ దేవస్థానం గుడి గురించి మున్సిపల్ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్‌తో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ త్వరలోనే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో శ్రీరామాంజనేయస్వామి దేవస్థానం గుడి నిర్మాణ పనులు ప్రారంభించిన వెంటనే వీలైనంత త్వరలోనే గుడి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వడ్డెర కుల పెద్దలకు ఛైర్మన్ కేశవ్ హామీ ఇచ్చారు. అదేవిధంగా వార్డులో సిసి రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి, మురుగు కాలువలు, చెత్తా చెదారం తదితర సమస్యలు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు ఛైర్మన్ కేశవ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డెర కులసంఘం కుల పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులపై తేనెటీగల దాడి

● ఇద్దరికి తీవ్ర గాయాలు



ప్రభుత్వ ఆసుపత్రిలో తేనెటీగల దాడిలో గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందిస్తున్న దృశ్యం

ఖిల్లాఘణపురం,జనవరి 29 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్రధాన రహదారిపై వెళ్తున్న బాటసారులప ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆదివారం సాయంత్రం ఆసుపత్రి ముందు వెళ్తున్న వ్యక్తులపై తీనెటీగలు దాడికి పాల్పడ్డాయి. క్షతగాత్రుల ముఖం చుట్టూ తేనెటీగలు ముసురుకోవడంతో చాలా సమయం వరకు దగ్గరికి వెళ్లడానికి పరిసరాలలో ఉన్న వ్యక్తులు భయపడి దగ్గరికి వెళ్లలేదు అనంతరం మంటలు వెలిగించుకొని దాడికి పాల్పడుతున్న తేనెటీగల వైపు వెళ్లడంతో పొగకు ఉండలేక తేనెటీగలు దారి మళ్లీ వెళ్లిపోయాయి. అనంతరం గాయాలపాలైన వ్యక్తులను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో ఒక్కసారిగా గాయపడ్డ వ్యక్తుల కుటుంబీకులు ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు. తేనెటీగల దాడిలో తీవ్రంగా మండల కేంద్రానికి చెందిన రాములు కందూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య గాయాలపాలు కావడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మహబూబ్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనుకోకుండా జరిగిన సంఘటనకు మండల కేంద్రంలో ఒక్కసారిగా బాటసారుల్లో వణుకుపుట్టించింది. ప్రభుత్వాసుపత్రినికి సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేయడంతో ఖచ్చితంగా 24గంటల పాటు డాక్టర్లు అందుబాటులో ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వాసుపత్రి ముందు అపాయానికి గురైన మెరుగైన సేవలు అందిచలేకపోతున్నారని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## చిన్నారులను క్రికెట్‌లో వెన్నుతట్టి ప్రోత్సహించాలి

**పాలిటెక్నిక్ కళాశాలలో టీ20 మ్యాచ్‌ను ప్రారంభించిన మార్కెట్ ఛైర్మన్ రమేష్‌గౌడ్**



చిన్నారులను పరిచయం చేసుకుంటున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ పలుస రమేష్ గౌడ్

వనపర్తి ప్రతినిధి,జనవరి 29 ప్రభాతవార్త: చిన్నారులను క్రికెట్ క్రీడల్లో వెనుతట్టి ప్రోత్సహించి ప్రావీణ్యులుగా తీర్చిదిద్దాలని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. అభి క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టీ 20 క్రికెట్ మ్యాచ్‌ను రమేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు విద్యార్థులకు శారీరక ధృఢత్వాన్ని అందిస్తాయని గెలుపోటములను సమానంగా స్వీకరించి భవిష్యత్తులో విద్య, క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన క్రికెట్ కోచ్ రాంబాబు కు సూచించారు. మొదటగా వనపర్తి, పెబ్బేరు జట్లు పోటీపడగా మొదటగా వనపర్తి జట్టు బ్యాటింగ్ ఎంచుకోని 17 ఓవర్లలో 96 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ తీసుకున్న పెబ్బేరు జట్టు 17 ఓవర్లలో 97 పరుగులు చేసి వనపర్తి జట్టుపై పెబ్బేరు జట్టు గెలుపొందింది. కార్యక్రమంలో ఎస్‌బీ కానిస్టేబుల్ బాలరాజు సాగర, తదితరులు ఉన్నారు.

## అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే



జడ్చర్ల,జనవరి 29 ప్రభాతవార్త: హజ్రత్ మొయినుద్దిన్ చిస్తీ అజ్మీర్ దర్గాలో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలకు మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ తరపున జడ్చర్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దర్గాకు చాదర్ సమర్పించారు జడ్చర్లలోని ఎమ్మెల్యే గృహంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఉర్సు 811 ఉత్సవాలకు పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, జిల్లా మరింత అభివృద్ధి జరగాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో తాజ్ మసీదు అధ్యక్షులు సుల్తానుద్దిన్ చిస్తీ, మక్కా మసీదు ఇమామ్ జహీరుద్దినన, మార్కెట్ కమిటి వైస్ ప్రెసిడెట్ మహ్మద్ అలీ దానిష్, గిరిజన సంక్షేమ శాఖ అధ్యక్షుడు వాల్యనాయక్, డిసిఎంఎస్ డైరెక్టర్ అబ్దుల్ సత్తార్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షులు మాలిక్ షాకీర్, చాంద్‌ఖాన, బాసిత్, రామ్మోహన్, శ్రీకాంత్, ఇంతియాజ్ అలీ, అక్బర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

### శ్రీమల్లీశ్వరిదేవి దేవస్థానం నిర్మాణానికి విరాళం



దేవరకద్ర,జనవరి 29 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ మల్లీశ్వరిదేవి దేవస్థానానికి ఆదివారం స్థానిక 14వ వార్డు సభ్యుడు అరుణ సత్యనారాయణ రూ.20వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరెంద్రమోడీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు



ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న దృశ్యం

ధరూర్,జనవరి 29 ప్రభాతవార్త : ధరూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరంద్రమోడీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్‌కీ బాత్ కార్యక్రమం చాలా గొప్పదని, వివిధ రాష్ట్రాల ప్రజలు వేరే వేరే అంశాలపై వారి సూచనలను పంచుకుంటారు. వాటిపై ప్రధానమంత్రి మోడీ స్పందన తెలియజేయడం, సూచనలివ్వడం, వారికి ఉత్తేజాన్ని కలిగిస్తుంది. మోడీ ఏ రోజు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రస్తావన తీసుకుని రాలేదు. కానీ మనం ఎందుకు చూడాలంటే కార్యక్రమంలో మాట్లాడిన విషయాలను ప్రజలకు వివరించాలి, అర్థమయ్యేలా చెప్పాలన్నారు.

## ఆరెకటిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



గండీడ్,జనవరి 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆదివారం ఆరెకటిక సంఘం క్యాలెండర్ 2023 నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆరెకటిక సంఘం మండల అధ్యక్షుడు హరకరి వెంకటేష్, ఉపాధ్యక్షుడు శంకర్‌జీ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంటయ్యనాయక్, నాయకులు, అరెకటిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అల్లె శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



అల్లె శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాజాపూర్,జనవరి 29 ప్రభాతవార్త: రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్ తండ్రి అల్లె సహదేవయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం వారి స్వగృహంలో సహదేవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, సర్పంచ్ బచ్చిరెడ్డి, ఎంపిపి సుశీల భర్త రమేష్‌నాయక్, పార్టీ నాయకులు నరహరి, ఏఎంసి డైరెక్టర్, అల్లె తిరుపతయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్‌బేగ్, రాచమల్ల యాదగిరి, కడాల ఆంజనేయులు, భీమగళ్ల నర్సింలు, రాయపల్లి మహేష్‌గౌడ్, నవీన్, రవి పాల్గొన్నారు.

## అల్లె శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అభిమన్యు యువసేన



అల్లెశ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అభిమన్యు యువసేన

రాజాపూర్,జనవరి 29 ప్రభాతవార్త: రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్ తండ్రి అల్లె సహదేవయ్య ఇటీవల మరణించిన విషయం విదితమే. ఆదివారం ఉదయం వారి స్వగృహంలో సహదేవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అభిమన్యు యువసేన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన ఇబ్రహీం, వెంకట్ రాథోడ్, టీకునాయక్, అన్వర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం



వెల్దండ, జనవరి 29 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని మోడల్ పాఠశాల ఆవరణలో ఆదివారం న్యూమాంగ్స్ కుంగ్‌ఫ్ కరాటే బెల్టులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వై.విజయేందర్‌రెడ్డిలు మొత్తం 43 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కరాటేల్లో రాణించాలని, ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ చందు, కనకంయాదవ్, శ్యాం, పీఈటీ రవితో పాటు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

గద్వాల టౌన్,జనవరి 29 ప్రభాతవార్త: గద్వాల జిల్లా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహ్‌రెడ్డికి ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో మల్టీపర్పస్ వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్ల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనాలు జీఓ 11 లేదా 14 ప్రకారం ఇవ్వాలని, వర్కర్లను పర్మినెట్ చేయాలని, సాధారణ మరణానికి రూ. 5 లక్షలు, ప్రమాద మరణానికి రూ. 10లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 30 శాతం ఫిట్‌మెంట్, ఈఎస్ఐ, పిఎఫ్ వెంటనే అమలు చేయాలని, ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని, ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని, 8 గంటలు పని చేసేలా చూడాలని, ప్రతి ఆదివారంసెలవు ఇవ్వాలని, కొన్ని పంచయతీల సెక్రెటరీ, సర్పంచ్‌ల వేధింపులు ఆపాలనే తదితర డిమాండ్లను నెరవేర్చా లని వినతి పత్రంలో పేర్కొన్నారు.



## నిఘా నేత్రం నుంచి తప్పించుకోలేరు

### - నెంబర్ ప్లేట్‌కు కనిపించకుండా ఫ్యాడ్ అడ్డుపెట్టి తప్పించుకునేందుకు యత్నం


నెంబర్ ప్లేట్‌కు అడ్డంగా ఫ్యాడ్ పెట్టి త్రిబుల్ రైడింగ్ చేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి29, ప్రభాతవార్త;** ట్రాఫిక్ నిబంధనలకు వ్యతిరేకంగా పోలీసుల కండ్లు కప్పి తప్పిం చుకునే ప్రయత్నం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని మమబూబ్‌నగర్ ట్రాఫిక్ సీఐ అశోక్ హెచ్చరించారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లో త్రిబుల్ రైడింగ్ చేస్తూ నెంబర్ ప్లేట్ కనిపించకుండాఫ్యాడ్ అడ్డుగా పెట్టి తప్పించుకున్నారు. గుర్తిం చిన పోలీసులు వివిధ కెమెరాల్లో స్కూటినీ గుర్తించి మరీ జరిమానా విధించారు. పట్టణంలో చాలా మంది ఇలాగే యత్ని స్తూ తిరుగుతున్నారని వారందరిని కూడాగుర్తించి ఫైన్ వేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నింబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినా జరిమా నావిధించి కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు.

## 30న వీపనగండ్లలో కంటి వెలుగు కార్యక్రమం

**వీపనగండ్ల, జనవరి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 17వరకు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తు అన్ని రకాల చికిత్సలు చేసి కంటి సమస్యలు లేని రాష్ట్రంగా చేయడానికి బృహత్తర కార్యక్రమం చేపట్టింద న్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యా అధికారి డా. వంశీకృష్ణ తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులు, సామాజిక, యువజన సంఘాల నాయకులు ప్రజలకు సమాచారం అందించి కం టి వెలుగుకార్యక్రమాన్నివిజయవంతంచేయడానికి కృషిచేయాలని వైద్యాధికారి వంశీకృష్ణ తెలిపారు.

## దోమల నివారణకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలి

**అమరచింత, జనవరి 29 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని అన్ని వార్డులలో దో మల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ అధికారులను కోరారు. దోమల వల్ల డెంగీ వంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని ముందు జాగ్రత్తగా మున్సిపల్ అధికారులు, అమరచింతలో అన్ని వార్డులలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే అమరచింతలో 1వ వార్డులో షాది ఖానా దగ్గర నిల్వనీటిలో దోమలు ఉండడం వల్ల కాలనీవాసులకు జ్వరాలు వస్తున్నాయని మున్సి పల్ అధికారులకు కాలనీవాసులు అనేకసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా నిల్వ నీటిని తరలించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని ఆయన అధికారులను కోరారు. లేనిచో కాలనీ వాసులతో కలిసి మున్సిపాలిటీ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## అంగరంగవైభవంగా శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు




**అడ్డాకుల, జనవరి 29 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. ఈబ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు. దేవస్థాన ప్రాంగణంలో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని సర్పంచ్ పాశం తిరుపతయ్య యాదవ్ తెలిపారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు, సౌకర్యాలు, కళ్యాణమండపాలు, నిర్మించడం జరిగిందని ఆలయ ధర్మకర్త గౌని చెన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వేమన పద్యాల ప్రచారం


ఇంటింటి వేమన పద్యాల ప్రచారం చేస్తున్న దృశ్యం

**కొత్తకోట, జనవరి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాణిపేట గ్రామంలో వేమన పద్యాల ఆది త్య గ్రంధము, త్రైత సిద్ధాంత భగవద్గీత ఆధ్యాత్మిక గ్రంథంలో ఇందూ ధర్మప్రచారం నిర్వహిచడం జరిగింది. ఇంటింటా గ్రంధాల పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక-ప్రబోధ సేవా సమితి కొత్తకోట కమిటీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి మాటా ్లడుతూ నేటి కాలంలో మానవుడు పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఎన్నో ఆలో చనలు, ఏవో ప్రయాసలు, ఎన్నో సుఖ, దు:ఖాలలో మునిగి సంపాదనే ధ్యేయంగా బ్రతికి చివరికి ఎది ఉన్నా తృప్తి లేకుండా చస్తున్నారు తప్ప తనను సృష్టించిన దేవుడిని తెలుసుకోవడానికి కూడా సమయం లేదంటున్నారని అన్నారు. దేవుడిని పూజించడమే కాకుండా ఆయన అందించిన గీత జ్ఞానం ద్వారా కర్మ విధానం తెలుసుకొని యోగం ఆచరించి మోక్షం పొంది ఈ జనన మరణ చక్రం నుండి బయటపడాలని భగవంతుడి మాటగా తెలిపారు. త్రైత సిద్దాంత భగవద్గీత, అనుబంధ గ్రంధాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకొని ప్రజలందరు జ్ఞానులుగా మారాలనే ఉద్దేశంతో ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యు లు తిరుమలేశ, బాలకృష్ణ, శేఖర్ రెడ్డి, మాసన్న, సింహ, మన్నెం, శాంత, సుజాత, లక్ష్మీ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రలో ఎమ్మెల్యే ఆల పర్యటన

**దేవరకద్ర, జనవరి 29 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 10లకు మండంలోని చౌదర్ పల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజతో పాటు సిసి రోడ్ల పనులు ప్రారంభిస్తారు. అలాగే 11.30లకు బల్సుపల్లిలో కూడ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజతో పాటు సిసి రోడ్ల పనులు ప్రారంభించి కళ్యాణ లక్ష్మీ.షాదిముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేస్తారు. 12.30 లకు అడవి అజిలాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజతో పాటు సిసి రోడ్ల పనులు ప్రారంభించి, చెక్‌డ్యాం పనులకు భూమిపూజ చేస్తారు. సాయం త్రం 3కు దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆల పర్యవేక్షి స్తారని పార్టీ నాయ కులు తెలిపారు. కావున ఉమ్మడి మండలానికి సంబందించిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతుసంఘాల నాయకులు, యూత్‌నాయకులు, మూడా పాలకవర్గసభ్యులు అధికసంఖ్యలో హాజరుకవాలని వారు కోరారు.

## వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**ధరూర్, జనవరి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గ్రామ సమీ పంలో గట్టుపై ఉన్న శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి (తిరుమలయ్యగుట్ట) దగ్గర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అనంతరం మొక్కలు నాటి హరితహారం కార్యక్రమం నిర్వహించి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు సుదర్శన్‌రెడ్డి మరెన్నో జరుపుకోవాలని, జీవితంలో ఎంతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ, యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు అంపన్న, రంగారెడ్డి, మాజీ సర్పంచ్ దౌలన్న, తిమ్మప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ బజారన్న, దామోదర్‌రెడ్డి, వెంకటన్న, సురేష్, బండమీది నర్సింహులు, ఉరుకుంద సాయన్న, రవి, రాఘవేంద్ర, జనార్దన్, రాముడు, టైలర్ నర్సింహులు, గోవిందు, వీరన్న, రంగస్వామి, రాజు, నర్సింహులు, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం

### ●నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి


పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగం ‾కర్నూల్ మండలంలోని పలు గ్రామాల నుంచి 22 మంది కళాకారులు వివిధ పార్టీలను వీడి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభి వృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాం తాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరు స్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరి జనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలం గాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న రణధీర్ రెడ్డి

**పెబ్బేరు, జనవరి 29 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆదివారం హాత్ సే హాత్ జోడో అభియాన్ సన్నాహ సమావేశాన్ని సహార ఫంక్షన్‌హాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి బ్లాక్ హాత్ సే హాత్ జోడో అభియాన్ కోఆర్డినేటర్స్ వనపర్తి పట్టణ కౌన్సిలర్ బ్రహ్మం చారి రణధీర్ రెడ్డి పాల్గొని ఈనెల 30వ తేదీన రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో అభియాన్ యాత్ర ఈనెల 30న ముగుస్తుందని ఈ యాత్రలో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారని అది బలంగా ఏర్పడడానికి కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలరే ఏం చేయబోతుంది రాహుల్ గాంధీ సిద్ధాంతాలను ప్రతి కడపకు చేరే విధం గా హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని వనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ యాత్రలో మన ప్రియతమ నేత డాక్టర్ చిన్నారెడ్డి ఈ యాత్రలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, టౌన్ ప్రెసిడెంట్ కారపాకుల వెంకటరాములు, మాజీ సర్పంచులు సురేందర్‌గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మండల ఉపా ధ్యక్షులు వీరస్వామి నాయుడు, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ వెంకటరత్నం నాయుడు, హరిబాబు, గౌని యుగంధర్‌రెడ్డి, టౌన్ మైనార్టీ ప్రెటసిడెంట్ జాంగీర్, బీసీ స్టేట్ ప్రెసిడెంట్ రాము, టౌన్ ఉపా ధ్యక్షులు గంధం సునీల్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భాను, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్యం, నరసింహ నాయుడు, మాజీ డైరెక్టర్ రాములు, రజక నరసింహ, నరేందర్, వినయ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

### ●జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల, జనవరి 29 ప్రభాతవార్త:** జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి. లక్ష్మా ఒడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను ప్రారం భించారు. అనంతరం మండల పరిధిలోని గంగాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి బ్రహ్మోత్స వాలు కూడా జరుగుతుండడంతో అక్కడ స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గం గత పాలకుల చేతిలో వెనక ‾బడిపోయిందని కానీ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధి పరుస్తున్నందుకు మనమందరం స్వాగతించాల న్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘు పతిరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, సతీష్, రఘురామ్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో ఘనంగా సూర్యప్రభవాహనసేవ


మన్యంకొండలో స్వామివారి సూర్యప్రభవాహనసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర, జనవరి 29 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి సూర్యప్రభవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరు చ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే రథసప్తమి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేద మంత్రాలు, భక్తుల హరినామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామి వారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తి పారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వ హించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసు కెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషే కాలు, అర్చనలు నిర్వహించారు.

**సూర్యప్రభవాహనంపై దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యం కొండలో విశేషదినోత్సవం సందర్భంగా స్వామి వారు సూర్యప్రభ వాహనం పై ఊరేగుతూ భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధానపూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల సందర్శించిన ఎస్పీ


రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో సమావేశమైన ఎస్పీ నరసింహ


గ్యాస్ గోదాంను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి29, ప్రభాతవార్త;** పోలీస్ సిబ్బంది బాగోగులు తెలుసుకుంటూ మహబూబ్‌నగర్ నూతన ఎస్పీ కేనరసింహ ముందుకుసాగుతున్నారు. పట్టణంలోని 1వ, 2వ, ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్లు, డీఎస్పీ కార్యాలయాలను ఆదివారం ఎస్పీ సందర్శించారు. సిబ్బంది, అధికారులను పరిచ యం చేసుకున్నారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌కు వచ్చిన వారికి సరైన న్యాయం చేయాలని సూచించారు. ప్రతి వర్టికల్‌లో ప్రతి ఒక్కరూ మంచిగా పని చేస్తే పోలీస్ స్టేషన్‌కు మంచి పేరు వస్తుందన్నారు. పరిసరాలు బాగుంటేనే అందరం బాగుంటామని ఎస్పీ తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ వింగ్స్‌ను ఆదివారం ఆయన సందర్శించారు. హాస్పిటల్‌ను ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాల న్నారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిత్యం శుభ్రం చేయాలన్నారు. గ్యాస్ గోదాంలో ఫైర్ సేఫ్టి సక్రమంగా ఉన్నాయా లేదా చేసు కోవాలన్నారు. క్వార్టర్స్‌లో పిల్లలతో మాట్లాడారు. ఎలా చదువుతు న్నారంటూ ఆరా తీశారు. బాగా చదవాలని, గొప్పవారు కావాలని సూచించారు.

# అనాథ ముసలవ్వని ఆదుకున్న యువశక్తి ఫౌండేషన్



**ఖిల్లాఘణపురం, జనవరి 29 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కేంద్రం హౌసింగ్ బోర్డు కాలనీలో అలివేల (65) ముసలవ్వ కిరాయి ఇంట్లో నివాసం ఉంటూ కటిక పేదరికాన్ని అనుభవిస్తూ తీవ్ర ఇబ్బందులతో జీవి తాన్ని కొనసాగిస్తున్నదని విశ్వసనీయ సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ సభ్యులు నిధిని సేకరించి ముసలవ్వకు అండగా నిలిచారు. పేదరికంతో కుటుం బం గడవడం కష్టంగా ఉందని ముసల్వ ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యం కారణాల వల్ల ప్రతి నెల హాస్పిటల్ కి మందులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నల్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న యువశక్తి ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ సోనూసూద్ శివ యువకుల సహాయంతో మానవత్వం ఉన్న హృదయంతో కలిసి ఒక నెలకు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి అండగా ఉంటామని యువశక్తి ఫౌండేషన్ సభ్యులు భరోసా కల్పించారు. అనాధలను ఆదుకో వడానికి యువత సహాయ సహకారాలు అందించాలని యువశక్తి ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ సోనూసూద్ శివ కోరారు. ఈ కార్య క్రమంలో యువశక్తి ఫౌండేషన్ సభ్యులుమధు, మనోహర్, ముబారక్, పుట్ట చెన్నయ్య, మంజు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 45వ సారి రక్తదానం చేసిన జర్నలిస్ట్


రక్తదానం చేస్తున్న జర్నలిస్టు పోతుల రాము

**వనపర్తి ప్రతినిధి, జనవరి 29 ప్రభాతవార్త:** టీయుడబ్ల్యూజేహెచ్ 143 జిల్లా అధ్యక్షుడు పోతుల రాము 45వ సారి రక్తదానం చేశా రు. ఆదివారం తన తండ్రి పోతుల సుబ్బన్న 12వ వర్ధంతిని పుర స్కరించుకోని జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ సందర్భంగా రెగ్యులర్ బ్లడ్ దోనర్‌గా నిరం తరం రక్తదానం చేస్తున్న పోతుల రామును రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ ఖాజాకుబుద్దీన్, సీనియర్ జర్నలిస్టు మోదల చంద్రశేఖర్, అంబటిస్వామి అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ నిర్మాణానికై దాతల సహకారం ఎంతో అవసరం



**కొత్తకోట, జనవరి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ఛత్రపజీ శివాజీ విగ్రహాన్ని నిర్మించబోతున్నామని అందుకు దాతల సహకారం ఎంతో అవసరమని కమిటీ సభ్యులు అన్నారు. ఆది వారం విగ్రహ నిర్మాణానికై ఎస్సీ కాలనికి చెందిన కొమ్ము అనిల్ కుమార్ రూ. 25వేల విరాళాన్ని అందజేశారు. మహోన్నతమైన కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వచ్చే నెల 19వ తేదీన విగ్రాహావిష్కరణ ఉంటుందని పేర్కొన్నారు. అందుకు విరివిగా విరాళాలు అందజేసి తోడ్పడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రహ్లద్, మహేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీపీ గుంత మల్లేష్

**కొత్తకోట, జనవరి 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో గాదం మన్నెమ్మ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ ఆమె పార్థి వదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు రూ. 5వేల ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరమేష్, కోటేశ్వ ర్ రెడ్డి, వాసీం, మన్యంకొండ, వెంకటన్న, కృష్ణ కుమారన, పరుశ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**దేవరకద్ర, జనవరి 29 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్ల లో చదువుకొన్న పూర్వవిద్యార్థులు ఆదివారం మహబూబ్‌నగర్‌లోని మయూరి పార్కులో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్య క్రమాన్ని నిర్వహించుకొన్నారు. కౌకుంట్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేశారు. వారంతా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వ హించుకొన్నారు. ఈ సందర్భంగా అనాటి జ్ఞాపకాలను నెమరేసు కొన్నారు. అప్పటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకొని రోజంతా హాయిగా గడిపారు. చాలారోజుల తరువాత కలసి భోజనాలు చేశా రు. అప్పటి ఉపాధ్యాయులైన ఉపాధ్యాయులు జగదీశ్వర్, అబ్దు ల్‌గని, విజయ్‌కుమార్, రాంరెడ్డి, వెంకటస్వామి, అరుంచందర్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవికుమార్, సాయినాథ్, తుమ్మల కిరణ్, నరేం దర్, అనిల్, బాలరాజు, ధనలక్ష్మీ, కేబీఆర్‌గౌడ్, కల్పన, పార్వతి, నస్రీన్‌ల తో పాలు దాదాపు 50 మంది దాక పాల్గొన్నారు.

